# బతుకమ్మ

19 మే 2024

## లోపలి కమ్మల్లో..




7 ▸

కవర్ స్టోరీ



**ప్రకృతి మెచ్చని.. కృత్రిమ వర్షం**

కృత్రిమ వర్షాలను కురిపించే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతుంటాయి. అందుకోసం ప్రత్యేకమైన శాఖ కూడా ఉంది. కానీ మొన్న కురిసిన భారీ వర్షాలతో... అక్కడి వాతావరణం గురించి, కృత్రిమ వర్షాల యత్నాల గురించి కొత్త వాదనలు, చర్చలు మొదలయ్యాయి!

8

14 ▸ ఆవకాయ పురాణం



16 ▸ కథ..

24 ▸ జాయ సేనాపతి..

కార్వాన్ కబుర్లు

31




ఆత్మీయ వాక్యం

## దేవుడు- మనిషి




దేవుడు మనుష్యులను చేసి ఉండకపోతే మనిషే దేవుణ్ని చేసి ఉంటాడని ఓ సామెత. మనిషికి ఆ అవసరం ఏముంది? అతనికి తెలుసు– తనకు పరిమితులున్నాయని, చాలా విషయాలు తన అధీనంలో లేవనీ, అందువలన తనకంటె ఉన్నతమైన, స్థల కాల అవధులు లేని, ఆద్యంతాలు లేని, సర్వవ్యాపి, సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు ఒకడున్నాడని, అతను తనకు సాయపడతాడని నమ్మడంలో చాలా సుఖం ఉందనీ! భీకరవర్షం, వరద, భూకంపం, ఉరుము, మెరుపు ఇలాటివి వచ్చినప్పుడు భయపడి దేవుణ్ని ప్రార్థించే కాలం నుంచి, అవి ఎందుకు వస్తున్నాయో తెలుసుకునేదాకా మానవుడు అభివృద్ధి చెందాడు.

అయినా ప్రకృతి ఉత్పాతాలను ఆపలేక కాపాడమని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాడు. ఉత్పాతాలు ఎప్పుడో వస్తాయి. చింతలనేవి ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. వాటిల్లోంచి బయటపడటానికి దేవుణ్ని ఆశ్రయించడం అనాదిగా వస్తున్నది. దానివలన ఫలితం ఉంటుందా? దేవుడు దిగివచ్చి మనిషి కోరికలన్నీ తీర్చేసి, వర్రీలన్నీ తుడిచేస్తాడా? అబ్బే, కృతయుగంలో కూడా అలా చేసిన దాఖలాలు లేవు. మన పార్టీ అధిష్ఠానాలలాగ సరైన సమయంలో, సరైన నిర్ణయం తీసుకుంటాం అంటూ తాత్సారం చేస్తాడు. మరి అలాటప్పుడు దేవుణ్ని తలచుకోవడం దేనికి? టైము దండగ కాకపోతే!

మానవుడికి స్వతస్సిద్ధంగా కొన్ని శక్తియుక్తులున్నాయి. ప్రయత్నం మీద అతను వాటిని అనేక రెట్లు పెంచుకున్నాడు. కానీ ఆ క్రమంలో చాలాసార్లు నిస్పృహకు గురవుతాడు. అప్పుడు అతనిలో ఆశ రగలాలి. తాను మంచివాణ్నని, సర్వసాక్షి ఐన దేవుడికి ఆ విషయం తెలుసని, తనకు తప్పక సాయపడతాడని అతను నమ్మాలి. అప్పుడే అతను మళ్లీ పుంజుకుని, తన మానవయత్నంతోనే అనుకున్నది సాధిస్తాడు. మళ్లీ విఫలమైనా కాలం కలిసిరాలేదని ఓదార్చుకుని ఇంకోసారి ప్రయత్నిస్తాడు. ఒక్కోప్పుడు ప్రయత్నానికి సరితూగే ఫలితం రాదు. అప్పుడు తనకు ఇంతే ప్రాప్తమని సరిపెట్టుకుని, ముందుకు సాగుతాడు.

**- నన్ను చూసి ఏడవకురా..**
ఎమ్బీయస్ ప్రసాద్ రచన నుంచి


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

పోస్టు ద్వారా

**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

ఈ-మెయిల్ : sunmag@ntnews.com